


# మీ ఆరోగ్యం..

# మా బాధ్యత

## శ్రీ బాలాజీ చెస్ట్, డయాబెటీస్ హాస్పిటల్ వైద్యులు డా.జి.శ్యామ్‌కుమార్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మంలోని కొల్లు ఆనందవాణి హాస్పిటల్ ఎదురుగా, బాలాజీ నగర్‌లో శ్రీ బాలాజీ చెస్ట్, డయాబెటీస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని చోళా ఫైనాన్స్ కంపెనీ ఉద్యోగులకు నిర్వహించిన మెగా హెల్త్‌క్యాంప్ విజయ వంతమైంది. ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగులు తమ తమ విధుల్లో క్షణం తీరిక లేకుండా జిబీ జీవితాన్ని గడుపుతూ వివిధ అనారోగ్యాలకు గురవుతున్నారని అలాంటి వారికోసమే తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగాహెల్త్‌క్యాంపు నిర్వహించినట్టు ప్రముఖ చెస్ట్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ డా.జి.శ్యామ్‌కుమార్ వెల్లడించారు. మంగళవారం చోళా కంపెనీలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపుకు విశేష స్పందన లభించిందన్నారు. ఈ క్యాంపులో మొత్తం ఉద్యోగులు 66మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. వీరిలో 10శాతం మందికి హై రిస్క్ గ్రూపులో ఉన్నారనీ, 20శాతం మందికి కొత్తగా డయాబెటీస్ సంక్రమించే దశలో ఉన్నారని వెల్లడించారు. మెడికల్ క్యాంపులో పాల్గొన్న వారికి అందరికీ ఆరోగ్యపరమైన సలహాలు, సూచనలు అందజేసి తగిన మెడిసిన్ అందజేసినట్టు తెలిపారు. ప్రయివేటు కంపెనీలు, బ్యాంకర్లు, ఇన్సూరెన్స్ కంపెనీలు, ఫైనాన్స్, తదితర ప్రయివేటు, ప్రభుత్వ ఉద్యోగులు తమ హాస్పిటల్ ద్వారా అందించే వైద్య సేవలను మెడికల్ క్యాంపు ద్వారా సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ కన్సల్‌టేషన్ ఫీజు, బీపీ మోనిటరింగ్, ఆర్‌బీఎస్, ఈసీజీ, తదితర ముఖ్యమైన పరీక్షలు అతితక్కువ ధరకే వైద్య సేవలు అందిస్తున్నామని డా.శ్యామ్‌కుమార్ తెలిపారు.







